# అగ్ని

పి.వి.యస్. అచ్యుతవల్లి



ఇంకా బాగా తెల్లవారలేదు. మార్గశిర మాసం. చలిగాలి బాగా వీస్తోంది ధనుర్మాసం ప్రారంభం అయింది. అందరి ఇళ్ళ ముందూ కాస్తో కూస్తో, పెద్దవో చిన్నవో ముగ్గులు పెట్టున్నారు. రోడ్డు చివరగావున్న పెద్ద దాబా యింటిలో వుంటున్నాడు నరహరి. అతనొక్కడే కాదు. అతనిలాంటి విద్యార్థులు పది, పదిహేనుమందిదాకా వుంటున్నారు. మొత్తం ఇల్లంతా నూటయాభై రూపాయిలకి అద్దెకి తీసుకున్నారు. ఏ తెనిమిది గదులున్నాయి. పెరట్లో నూయి వుంది. ఒక గది బాత్‌రూం క్రింద వాడుకుంటున్నారు. మిగతా ఏడుగదుల్లోనూ గదికి ఇద్దరు చొప్పున వుంటున్నారు. అంతా హోటళ్ళకి వెళ్ళి భోజనాలు చేసివస్తారు. సిగరెట్లు, ఎప్పుడయినా ఫ్లాస్కుతో కాఫీలు తేవటానికి "సోమవ్వ" అనే ముసల్ది వుంది. కుర్రాళ్ళంతా తలొక రూపాయి యిస్తారు దానికి. అందరికీ నూతిలో నీళ్ళు తోడిపెట్టి, గదులూడ్చి వెళ్ళుతూంటుంది. ఆ వీధి మొత్తటికీ మంచినీళ్ళ బావి వీళ్ళింట్లోనే వుంది. రోడ్డు చివరగా పెద్ద మైదానం. మైదానం చివర్న మేదరవాళ్ళ ఇళ్ళూ, గొల్లవాళ్ళ పాకలూ వున్నాయి. ఆ ఇళ్ళల్లో వాళ్ళకి నీళ్ళు కావాలంటే వీళ్ళ నూతికే వస్తారు. అంతత తెల్లవారుఝాము మొదలు అర్ధరాత్రి దాకా నూతిదగ్గర గిలక చప్పుడూ, నీళ్ల చేదుకున్న చప్పుడూ అవుతూంటుంది. ఆ దాబా ఇంటికి అంతా కలిసి "యువ మండలి" అని పేరు పెట్టుకున్నారు. ఆ లాడ్జిలో వున్న వాళ్ళు అంతా ఒక క్లాసు కాదు. కొంతమంది బి. ఇ; కొంతమంది యం. బి. బి. యస్; బి. యస్‌సి; బి. ఏ. ఇల్లా చదువుతున్నారు. నరహరి యం. బి. బి. యస్. ఫైనల్ చదువుతున్నాడు. నరహరి ఇంకా బద్ధకంగా మడత మంచంమీద దొర్లుతున్నాడు. "సోమవ్వ" ఇల్లు ఊడుస్తున్నట్లు మంచాలు, పెట్టెలా జరుపుతూన్న చప్పుళ్ళు అవుతున్నాయి. "బాత్‌రూం"లో నీళ్ళు పోసుకుంటున్నవాళ్ళు "చలి వేస్తోందీ, చలి వేస్తోందీ" అంటూ వణుకుతూ పాటలు పాడుతున్నారు. నరహరి కళ్ళు విప్పుకుని దూలాలకేసి చూస్తూన్నాడు. సుందర్ టర్కిష్ టవల్ నడుంకు చుట్టుకుని ఈలవేస్తూ వచ్చి,


"ఏం భాయి ఇంకా స్వప్నలోక సంచారము కాలేదా!" అన్నాడు.

"అబ్బే, లేదు" అన్నాడు మత్తుగా. ఈ లోగ సలీం వచ్చి—

"ఏమంటున్నది ఈ గాలీ" అంటూ నరహరి కప్పుకున్న బాలీసు లాగేసాడు. "అబ్బబ్బ ఉండండర్రా బాబూ!" అంటూ వత్తిగిల్లి బాలీసు మళ్ళీ ముఖంమీదకు లాగుకున్నాడు.

"అర్ధరాత్రిదాకా తిరక్కపోతేనేం? పెందరాళే ఇంటికి వచ్చెయ్యకూడదూ!" అన్నాడు సుందర్.

"ఫైనలియర్ స్టూడెంట్ కదూ! బాగా కష్టపడుతున్నాడు. ఫాపం!" అన్నాడు వేళాకోళంగా సలీం. నరహరి మొదట్లో చాలా మంచి బాలుడుగానే వుండేవాడు. క్లాసులన్నీ ఒక్కటీ తప్పకుండా ఫైనలియర్‌లోకి వచ్చేసాడు. ఇప్పటికి అతనిలో కొంచెం చలనం కలిగింది. శరీరశాస్త్రం చదవటంనించో ఏమో, అతనిలో ఏవేవో కోర్కెలు, ఏవేవో ఊహలు అలజడి కలిగించటం మొదలు పెట్టాయి. ఎంతో కష్టపడి రాత్రి పగలూ చచ్చి చెడి చదివితే యావరేజ్ మార్కులతో ప్యాసు అయ్యే ఇతనంటే ప్రొఫెసర్లకీ, తోటి గర్ల్ స్టూడెంట్లకి కానీ పెద్ద గ్లామరుండేది కాదు. డబ్బుకూడా చాలా క్లుప్తంగా ఖర్చు పెట్టుతూండేవాడు. దానితో నరహరికి స్నేహ బృందం చాలా తక్కువగా వుండిపోయింది. నరహరి వంటరిగానే ఎక్కడికన్నా వెళ్ళి చాలాసేపు గడిపి వస్తూవుంటాడు. దాదాపు రెండో ఆట సినిమా వదిలే టైమయ్యేదాకా




సినిమాహాలు కెదురుగావున్న బడ్డీ కొట్టు వాళ్ళతో ఖాతాఖానీ వేసుకుని కూర్చుంటాడు. ఇంక ఉదయం లేవాలంటే బద్ధకం. దొర్లు తూంటాడు. సుందర్ బట్టలు తీసుకుని సలీంతో కలిసి కాఫీకి వెళ్ళిపోయేడు. చాలా మటుకు అందరూ లేచి ముఖాలు కడుక్కుని స్నానాలుచేసి హోటళ్ళకి వెళ్ళిపోయేరు. పని చేసేది బాత్‌రూం కడుగుతున్న చప్పుడు వీధిలో కరివేపాకు అమ్మేవాళ్ళ కేకలూ, అప్పుడప్పుడు ఆటోలు దూసుకువెళ్ళిన చప్పుడూ మగత మగతలో వినిపించు తున్నాయి.

"అబ్బాయిగారూ తమరు స్నానం చేయరా?" అన్న పిలుపుకి మళ్ళీ ఈ లోకం లోకి వచ్చేడు. కళ్ళువిప్పి ఎదరకు చూసేడు. పళ్ళాలుగేళ్ళుంటాయి. చాలీచాలని జాకెట్టూ బొడ్డు కిందికి పరికిణా వేసుకుంది పిల్ల ఎర్రగా బొద్దుగా గుమ్మటంలా వుంది. పరికిణీ పల్చని జార్జిట్ గుడ్డదవటంనించి కాలి పిక్కలు బలంగా, నున్నగా అతుక్కుపోయి కనపడుతున్నాయి. గుండెలదగ్గర జాకెట్టు చాలక పిన్నీసు పెట్టుకున్న బెత్తెం మేర గుండెల లేతదనం సూర్యుని వెండికిరణంలా కళ్ళల్లో గుచ్చుతోంది. గుండ్రని ముఖం. చారెడు కళ్ళు. ఎత్తుగావున్న చిన్నముక్కుకి చిన్న కాడ. లావుపాటి పెదాలతో ముద్దుగా వున్న మూతి. నల్లగా, పొట్టిగావున్న జుట్టు నున్నగా దువ్వుకుని చిన్న తాడ ముక్క బిగించి కట్టింది.

"ఎవరు నువ్వు?" ఒక్క క్షణ ఆ పిల్లని నిలువునా చూస్తూనే అడిగాడు.

"సోమవ్వ మనవరాల్నండీ!"

"నీ పేరు?"

"సాయిత్రి."

"ఛ! సాయిత్రి కాదు. సావిత్రి అనాలి." అన్నాడు. నవ్వింది. టూత్‌పేస్టు అడ్వర్‌టైజ్ మెంట్‌కి పనికివచ్చే పలువరుస తళుక్కుమని మెరిసింది.

"ఏదీ అను ఒకసారి!" అన్నాడు.

"అనక నేర్చుకుంటాలెండి. ముందు మీరు లెగిస్తే పక్క ఎత్తిపెట్టి ఈ గది కూడ ఊడ్చి పోతాను, బోల్లాలు!"

"అబ్బబ్బ!" చెవులు మూసుకున్నాడు నరహరి. ఇంత దృఢంగా, నిర్దుష్టంగా మలి చిన శిల్పంలా వున్న పిల్ల నోరువిప్పి మాట్లా డితే అంతా అపశబ్దమే!

"లెగండి అబ్బాయిగోరూ గమ్మునీ!పొద్దో తంది" సాగదీసింది. ఆ పిల్లమాటలు వినటం ఇష్టంలేనివాడిలా ఒక్క గెంతుగెంతి పేస్టూ, బ్రష్షూ తీసుకొని బాత్‌రూంలోకి వెళ్ళి పోయాడు. సావిత్రి ప్రక్క ఎత్తివేసి గదంతా శుభ్రంగా తుడిచి బాత్‌రూంలో చీపురు దాచ టానికి వచ్చి నరహరి స్నానం చేస్తోంటే చూస్తూ నిలబడింది.

"ఏం నిలబడ్డావు?" అన్నాడు.

"మామ్మ నాలూపాలు అడిగట్రామంది" అంది.

"ఎందుకు? ఎవర్ని అడగమంది?" అన్నాడు.

"దానికి జొరంగున్నాది. మందిప్పియ్యాల. ఎవర్నేనా అడగమంది."

"ఇంకా ఇవ్వాళ పదిహేనో తారీఖేనే! మిగతావాళ్ళని అడిగావా?"

"ఆళ్ల తొందతొందరగా ఎల్లిపోనారు."

"అయితే నేనే కనపడ్డానన్నమాట నీకు ఖాళీగా."

"బాబ్బాబు! అనిక్క మీరూ మీరూ చూసు కుందురుగాని, ఎల్లాగోల్లాగ డబ్బులిప్పియండి బాబులూ!"

"మీ మామ్మని హాస్పిటల్‌కి తీసుకురా నేను చూసి మందిస్తాను" అన్నాడు నరహరి.

"అసలింట్లో రెండ్రోజులాయి అగ్గెయ్య నేదు" అంది నసుగుతూ.

"మిగతావాళ్ళని కనుక్కోకుండా ఎల్లా ఇస్తాను? మీ మామ్మని తీసుకునిరా. మందిస్తా నంటున్నాను కదా!"

"మందు లేకపోయినా బ్రతుకుతుందికాని గెంజి లేకపోతే బతకదు ముసిల్ది. ఎల్లాగో లాగు చూసియ్యండి" అంది సావిత్రి.

నరహరి నాలుగు రూపాయలూ తీసి ఇచ్చాడు.

"అనక పది గంటలు దాటాక మామ్మని హాస్పిటల్‌కి తీసుకురా!" అన్నాడు.

"అల్లాగే" బుర్ర ఊపి వెళ్ళిపోయింది సావిత్రి.

వారం పది రోజులుగా సోమవ్వ రావటం లేదు. సావిత్రి వచ్చి ఇల్లూడ్చి నీళ్ళు తోడి పెట్టి వెళ్ళిపోతోంది.

"ముసల్ది ఎల్లాగున్నదో పాపం! పన్లోకి రావటంలేదు" అన్నాడు నరహరి ఒక రోజు.

"గుండులాగుంది. దానికేం రోగం?" అన్నాడు శేఖర్.

"నువ్వెప్పుడు చూసావ్! ఈమధ్య దానికి జబ్బుగా వున్నదనీ మందిప్పించాలనీ సావిత్రి నా దగ్గర నాలుగు రూపాయలు పట్టుకు పోయింది" అన్నాడు నరహరి.

"కుర్రగుంటకిప్పట్నుంచీ ట్రైనింగ్ ఇస్తూం దన్నమాట! అది పొంగరాలూ, కొబ్బరుండలూ చేసి దుంపల స్కూలు దగ్గిర అమ్ముతూ కూచుంది. దుక్కలాగుంది" అన్నాడు సలీం. సలీం ఆర్ట్సు కాలేజీలో బి.ఏ. చదువుతున్నాడు. అతని కాలేజీకి పోయేదారిలోనే వుంది, చిన్న

పిల్లల మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలు. దాని దగ్గర కర్రపెండలం దుంపలూ, ఉడక బెట్టిన చిలగడదుంపలూ, చెరుకుముక్కలూ, జంతికలూ, చేగోడీలూ, పుణుకులూ మొద లైన తినుబండారాలూ ఈగలు ముసురు తూన్న వెదురు జంగిడీలలో పెట్టుకుని అమ్ము కుంటూంటారు. అందుకని ఆ స్కూల్‌కి దుంపల స్కూల్ అని పేరు వచ్చింది.

"మీ మామ్మకి జబ్బు చేయలేదుట కదా! నాలుగు రూపాయలు నరహరికి ఇచ్చాట్ట దూ! మినహాయించుకుంటున్నాం!" అంటూ పది రూపాయలు ఇచ్చాడు సలీం షస్తుతారీఖున.

"నాల్రూపాయిలికట్కోసుకుంటున్నారా! అ మాత్రం ఏమన్నా పని చెప్తే చేయనుట డీ!" అంది సావిత్రి.

"అబ్బో! ఏం చెప్తే అది చేస్తావా?" కళ్ళెగరేశాడు సుందర్.

"ఎందుకు చేయనండీ!" అకారణంగా నవ్వింది.

"నవ్వకు నవ్వకు!" అన్నాడు సలీం.

"నవ్వితే నీ నోట ముత్యాలు రాలేను!" అన్నాడు రాజు.

"ముత్యాలు రాలితే ఈ పన్లు చేసుకోటం దేనికండీ!" అంది సావిత్రి.


"అబ్బో! మాటలు చాలా వచ్చునే!" అన్నాడు శేఖర్.

"మాటలు ఎందుకు రావండీ!" అంటూ మళ్ళీ మల్లెలు రాలినట్లు పకపక నవ్వింది సావిత్రి.

సావిత్రిలో ఏదో చలాకీతనం, ఉల్లాసం పొంగులు వారుతున్నట్లు కనిపించాడు నరహరి. మగపిల్లలతో మాటకి మాట అంటూ గిలగిలా తిరుగుతూన్న సావిత్రిని చూస్తే నరహరి మనస్సులో ఏదో తెలియని భావం పుట్టిపెరగసాగింది.

"నీకు ఈ పరికిణీ జాకెట్లు బాగుండవు. మా లుంగీలు ఇస్తాం. కట్టుకో!" అంటూ సలీం, శేఖరు, వాళ్ళవి పువ్వుల లుంగీలు కాస్త నలిగినవి చెరొకటి ఇచ్చారు. రాజు, మూర్తి వాళ్ళ బుష్‌షర్టులు ఇచ్చారు. మూర్తి సన్నగా పొడుగ్గా ఆడపిల్లలా వుంటాడు. మర్నాడు లుంగీ బుష్‌షర్టు వేసుకువచ్చింది సావిత్రి.

అందరూ సావిత్రిచుట్టూ మూగి, ఈ




బట్టలు నీకు చాలా బాగున్నాయి అంటే చాలా బాగున్నాయి" అంటూ మెచ్చుకున్నారు. సావిత్రి రోజు రోజుకీ 'అమ్మోనియా' వేసిన తోటకూర కాడలా ఏపుగా ఎదిగిపోతోంది. సావిత్రిని చూస్తూన్న కొద్దీ కుర్రాళ్ళల్లో సంతోషం వెల్లువల్లె పొంగిపోతోంది.

"హరిబాబు మాట్లాడటం లేదేం? నాల్రూపాలూ అడిగాననా!" అంది సావిత్రి ఒకరోజు.

"అబ్బెబ్బే!" అన్నాడు కంగారుగా నరహరి.

"నిజంగా మామ్మకి జ్వరం కాసిందారోజుని. నాలుగు రోజులు మంచంమీంచి లెగనేక పోయింది. బాయిలో నీళ్ళు చేదితే గుండెల నెప్పి లెగుస్తున్నాదని మీ పన్లకి నన్నంపు తున్నాది. ఏయ్యే సామాన్లు కూడేసుకుని స్కూలుకాడ అమ్ముకొస్తున్నాది" అంది సావిత్రి.

"నేను మాట్లాడకపోతే నీకు వచ్చే నష్టం ఏముంది?" అందామనుకొన్నాడు. కాని సావిత్రి ముఖం చూసి ఆ మాట అనలేక పోయాడు.

"నువ్వు మునుపేం చేసేదానివి?"

"నేను ఇస్కూల్లో చదివేదానిని. నాలుగో కలాసు చదివి మానేసాను. తర్వాత పొంగ రాలూ, జొన్నకొత్తులూ అమ్ముకుని వచ్చే దాన్ని! కొట్టు మామ్మ చూసుకుంటున్నది. 'లాడిజింగ్' పన్లు నేను చూసుకుంటున్నాను" అంది సావిత్రి.

"ఇంకా ఎన్ని లాడ్జిల్లో చేస్తున్నావేమిటి?" అన్నాడు రాజు.

"మీదొక్కటే. ఆ చిగురు ఇల్లు కూడా సెలవాఖర్నించి కుర్రోళ్ళకే ఇస్తరంట. అసలు లాడిజిల్లు పన్లు మా పేటలోళ్ళకి యిష్టము లేదు. టూడెంటు కుర్రోళ్ళు మంచోళ్ళు కారు అంటారు. మామ్మకి ఓపికనేదు. ఇటు పదేను రూపాలూ ఒదులుకోలేం!"

"బాగుంది. డబ్బంటే ఆశ, మొగుడంటే ఘోష! అన్నదిట. వెనుకటి కెవరోను! తేలి కయిన పన్లుండాలి. బాగ డబ్బులు రావాలి. మళ్ళీ మర్యాద కావాలి! చాలా బాగుంది. భేషుగ్గా వుంది" అన్నాడు సలీం.

"మీరు వల్లకోండి బాబూ!" అన్నది సావిత్రి.

"వాడు ఎల్లాను వల్లకోడు" అన్నాడు శేఖర్.

శేఖర్ కొంచెం జల్సాగా వుంటాడు. బి. ఇ. మూడో సంవత్సరము చదువు తున్నాడు. చాలా విషయాల్లో అనుభవజ్ఞుడు అని మిగతా వాళ్ళు అంటూంటారు.

"అబ్బో! మీ రివ్వాళ్ళ బేగి వెళిపొచ్చేసి రేం!" అంది.

"ఇదుగో నరహరీ! దీనికి కొంచెం పాలిష్‌గా మాట్లాడ్డం నేర్పవయ్యా! మద్రాసుకి తీసుకెళ్ళి స్టూడియోల్లో వదిలేమంటే చూసుకో! మేమంతా నీ దర్శనంకోసం క్యూలో నిలబడా ల్సిందే!" అన్నాడు.

"ఏటో! నన్ను చూస్తే ఏదో వకటి అన

బుద్ధి అవుతుంది. మీకు!" నవ్వింది సావిత్రి.

"బాగుంది! చెరుకు ముక్క ఎ రికన్నా నమల బుద్ధి పుడుతుంది. కాపుదల  కన్నె పిల్లకూడా అంతే!" అన్నాడు భావుకుడయిన రాజు.

అందరితోనూ సావిత్రి కలుపుగోలుగా చనువుగావున్నా తనతో మాట్లాడేటప్పుడు తనతోనే సావిత్రి చనువుగా వున్నట్లు అన్పించ సాగింది, నరహరికి. లాడ్జిలో పిల్లలంతా సినిమాలకీ షికార్లకీ వెళ్ళినట్లున్నారు. ఇల్లంతా నిశబ్దంగా వుంది. "అబ్బాయిలు ఎవరూ లేనట్లున్నారే" అంది సావిత్రి.

"ఉన్నారు లోపల" అన్నాడు నరహరి. తన గదిలో బట్టలు సర్దుకుంటున్నాడు అమావాశ్య ముందురోజులు. శీతకాలం ఆరు గంటలకే చీకట్లు ముసురుకుంటున్నాయి.

"అబ్బాయిగోరూ! అయిదు రూపాయిలుంటే సరదండి. శాన అరిజంట్" అంది సావిత్రి. లేత ఎరుపురంగులో పువ్వులు వెలిసిపోయిన లుంగీ ఒదులు ఒదులైన బుష్ షర్టూ నరహరికి వళ్ళంతా ఏదో వింత కంపికలతో జల్లుజల్లుమంది. శరీరమంతా వేడి నెత్తురు పొంగులు ఎత్తి నరాల్ని జివ్వు మన్పించుతోంది.

"అయిదురూపాయిలేం! పదిరూపాయిలు ఇస్తాను. నేను చెప్పినట్లు వింటావా?"

సావిత్రి చేత్తో ముఖంమీద పడుతున్న జుట్టుని పైకితీసుకుని చెంపపిన్నుని పైగా గుచ్చుతూ కనుబొమ్మలు కదల్చుతూ కళ్ళు మెరిసేట్లు చూసింది. "నువ్వు చెప్పేదేదో నాకు తెలుసు" అన్నట్లు.

"ఏం మాట్లాడవు?"

"ఏటి?" పెదాలు కొరుక్కుంటూ నవ్వింది. ఏమిటో ఒక్కసారిగా దిగజారిపోయినట్లు అనుభూతి కలిగింది నరహరికి

"ఏంలేదు. నావద్ద డబ్బులేదు ఇప్పుడు" అంటూ సూటుకేసు మూతవేసి తాళ వేశాడు.

"నాకు తెల్సు. మీరు చెప్పినట్టుంటాగా? అయిదు రూపాయిలు శాన!"

"లేదన్నాగా? వుంటే ఇద్దును. నిజంగానే లేవు!"

"శేఖరంబాబు ఎల్లకుండా అడగాల్సింది. ఆ బాబయితే ఇస్తారు."

"శేఖరం ఎన్నిసార్లిచ్చేడేమిటి" తను పొందలేకపోయిన అనుభవం శేఖరం పొందాడేమో. దుర్గ తపన! తన వెర్రికాని పదిమంది మగపిల్లలతో చనువుగా వుండటం అలవాటయిన పిల్లది! తనేమన్నా పెళ్ళి చేసుకుంటాడా? ఎందుకీ ఆరాటం?

"ఆ బాబు ఎప్పుడడిగినా లేదనకుండా ఇత్తాడు."

"నువ్వు ఆ బాబు ఏదిచెప్పినా కాదనకుండా చేస్తావు!"

"డబ్బులిచ్చకునేకాడ చేయకపోతే తప్పు కాదా బాబూ"

చెంపమీద చెళ్ళుమని కొట్టినట్లు అన్పించింది నరహరికి. పసిపిల్ల అది! తక్కువ జాతిదే అవచ్చును. డబ్బు ఇంటివద్ద నించి పెద్దవాళ్ళు అడిగినంతా కుర్రవాళ్ళు ఏమి ఇబ్బందిపడతారో అని చచ్చీ బతుకో, పంపుతూంటారు. ప్రథమ యౌవనోద్రేకంలో నీతి నిజాయితీలు అట్టే విలువయిన విషయాలుగా కన్పించవు. ఈ లోకంలో ప్రతీదీ తమకోసమే. విశ్వవిభుడు సృష్టించాడన్న వెర్రి తమకంలో నీచాతినీచమయిన పనులుకూడా ఏవో మహత్తర సౌఖ్యానుభవం ఇస్తాయన్న భ్రమలో వుంటారు. యువకరక్తంలోని వాడి వేడి అది! నరహరికి ఎక్కడో గుండెల్లోంచి సన్నగా నీతియొక్క వాడిముల్లు గుచ్చుకుంటూ అతనిలోని మృగాన్ని బాధిస్తోంది.

"ఏమిటి గురూ! ఏకాంతాలూ!" అంటూ సుందర్ శాస్త్రి నరహరి గదిలోకి వచ్చేశారు.

"కాదు. అయిదు రూపాయలు కావాలిట!" అన్నాడు నరహరి.

"దానికి డబ్బవసరం లేనిదెప్పుడు?" అన్నాడు శాస్త్రి.

"నీకు సావిత్రి అవసరం అయితే దానికి డబ్బు అవసరం అవుతుంది" సుందర్ అన్నాడు.

"ఛ !" బయటికి వెళ్ళిపోయాడు నరహరి.

"మీ దగ్గరిలోనా ఎవరయినా ఇవ్వండి బోసి." సావిత్రి వదల్లేదు.

"మా దగ్గర డబ్బులేదు. ఎల్లాగో అల్లా నరహరినే చేటాడు." అంటూ లోపలికి వెళ్ళిపోయేరు.

నరహరి బజారమ్మట నడుస్తున్నాడు. అతనిలో ఉద్రేకం కట్టలు తెగిపోతోంది. వళ్ళంతా వేడిగా శగలు వస్తున్నాయి. సావిత్రి గురించి సుందర్ శాస్త్రి ఎంత తేలిగ్గా అన్నారు? నిజంగా సావిత్రి అల్లా లొంగిపోతుందా? కుర్రాళ్ళలోని వాంఛల్ని రెచ్చగొట్టి తను డబ్బు చేసుకో గలిగినంత జాణతనం విరిసీ విరియని మొగ్గలాంటి సావిత్రిలో వున్నదా? పనిచేసే పిల్ల. పది పధ్నాలుగేళ్ళ పిల్లని చూస్తే తనలో ఇల్లాంటి ఉద్రేకం, ఆ పిల్లని ఏదో చేసేయాలనే తపన ఎందుకు కలుగుతూంది? ఎంతోమంది తోటి విద్యార్థినులతో మాట్లాడవలసిన అవసరం వస్తూనే వుంటుంది. వాళ్ళని చూస్తే వాళ్ళతో మాట్లాడితే కలగని ఉద్రేకం సావిత్రిని చూస్తే ఎందుకు కలుగుతోంది? చదువుకుంటున్న అమ్మాయిలంటే తనలో ఏదో బెరుకు, భయం, గౌరవం. వాళ్ళని ఇల్లాంటి విషయాలలోకి లాగటం చాలా కష్టం అవుతుంది. సావిత్రి. అయితే లోకువయినపిల్ల. ఇష్టం వచ్చినట్లు ఆ పిల్లని దిగజార్చవచ్చు. చదువూ, సంస్కారం, నీతి పట్ల విలువలేని పిల్లలయితే తమ ఇష్టం వచ్చిన ఆటలాడించవచ్చు. చదువుకొంటున్న పిల్లలయితే తమ భావి జీవితాన్ని అంత తేలిగ్గా ఓడిపోరు! ఎన్నెన్నో వాగ్దానాలు చేయించుకొంటారు. ఇంకా గడుసుపిల్లలయితే పుస్తెకట్టితేకాని అంత తేలిగ్గా, ఏ మాత్రం నీతికి విలువ ఇచ్చే ఆడపిల్లఅయినా శరీరం అప్పగించదు. నిజంగా సుందర్ శాస్త్రి. ఆ సమయంలో గదిలోకి రాకపోతే నరహరి సావిత్రిని ఏదో చేసి వుండును. సావిత్రిలోని లోకువతనంవల్ల నరహరిలోని కాంక్ష తీవ్రతరమౌతూంది. మనిషిలో మంచీ చెడూ, పడుగూ పేకల్లా అల్లుకునే వుంటాయి. అవకాశాలనిబట్టి ఎదుటి మనిషిలోని అర్హతనిబట్టి వాళ్ళ వాళ్ళ మానసిక ప్రవృత్తులు పైకి ఉబుకుతూ వుంటాయి. నరహరి ఆ రాత్రి బాగా రెండు మూడు గంటలదాకా బయట తిరిగి వచ్చి, తెల్లవారి ఫస్టు బస్సు ఎక్కి తన వూరికి వచ్చేసాడు. ఇంటినిండా పండగ సందడి! అన్న, వదినా, అక్కా బావా వచ్చి వున్నారు. చిన్నచెల్లెలు చిట్టి ఎంతో సంబరంగా-

'చిన్నన్న వొచ్చేడు. చిన్నన్న వొచ్చేడు.' అంటూ ఎదురు వచ్చింది. నరహరి ఇంటికి వచ్చి అయిదారు నెలలు అవుతోంది. తను

వెళ్ళేసరికి చిట్టి చిన్నపిల్ల ాగుంది. ఇప్పు డప్పుడే పరుగెట్టుతుంటే జెల గుర్రంలా వుంది. నరహరి చెల్లెల్ని పరకాయించి చూసేడు. చిట్టి ఉత్సాహంగా అన్న చేతిలోని సూటుకేస్ అందుకుని గ ా తాళం తీసి బిట్టలు అన్నీ తీసి చూస్తోంది

"మరి నాకేమి ఏ మతి తేలేదా అన్నయ్యా:" అంది.

"బహుమతా: దేనికి:" అన్నాడు. చిట్టి ఆయిదోక్లాసు ప్యాసయినాక స్కూలు మానే సింది.

ఆ పల్లెటూర్లో, అంతకన్న పెద్ద స్కూలు లేదు. పైపైన తరగతి చ వాలంటే ఆరు మైళ్ళు సాంచాలేగాని ఇంకో ఊరికి వెళ్లాలి. హైస్కూలు చదువుకి ఇంకో వూరు వెళ్లాలి. ఇప్పి ఊళ్ళు ఆడపిల్లని ( ప్పటమెందుకని ఇంట్లోనే వుంచేసేరు చిట్టిని.

"ఏమన్నా పరీక్షకి కట్టి ప్యాసయ్యావా? బహుమతి ఎందుకే?" అన్ ్డు రెట్టించి. చిట్టికి కోపం, ఉడుకుమోత్తనం వచ్చేయి.

"నన్ను చదివిస్తే నేనూ ప్యాసు అవు దును. పెద్ద గొప్ప!" అనుకు టూ లోపలికి వెళ్ళిపోయింది. భోజనాలు ఆ యినాక కాసేపు నాన్నగారితో, బావగార్లతో, అన్నయ్యలతో మాట్లాడి తన గదిలోనికి వెె మంచంమీద జేరబడి చూరుకేసి చూస్తు న్నాడు. తల్లి వచ్చింది. ఉదయంనించీ ందరికీ వంటా వడ్డనా చేసి వంటిల్లు సర్దుకుని ఇప్పటికి చేయి పీలు చేసుకుంది ఆవిడ.

"ఈ సంవత్సరంతో నీ చదువు పూర్తి అవుతుంది కాదూ!" అం కొడుకుతో. మంచంమీద కాస్త జరిగాడు రహరి. తల్లి కూర్చుంది.

"అవుతుంది."


"శ్రద్ధగా చదూతున్నావా?"

"ఊఁ."

"అవును ఒరే! పండక్కి వస్తున్నావు కదా: చిట్టికి రెండు ఓణీల కొనితెమ్మని వ్రాసాను. తెలేదేంరా! అక్క యితే చౌకలో మంచివి దొరుకుతాయి అని ( శాను."

"మన చిట్టి కప్పుడే ఓణీ మిటమ్మా?"

"ఆ ప్పుడే ఏమిటిరా! పెద్దమనిషయి వానగు వెల్లయింది. పం గల్లో ఓణీలు వేయించకపోతే బాగుండదు ఏన ఊళ్ళో!"



ల్లి వ్రాసిన జాబు గుర్తుకి వచ్చింది నరహరికి. ఈమధ్య సావిత్రి ధ్యాసలో చిట్టిని మర్చిపోయేడు. లేకపోతే చిట్టికోసం రిబ్బన్లు, చెవులకి ఏవో పూసల రింగులు కొంటూనే వుండేవాడు.

"అందుకా! రాగానే నా పెట్టెతీసి చూసు కుంది. నేను ఏవో ఆలోచనల్లో దాని సంగతి మర్చిపోయేనే. రేప్పొద్దుటే సైకిలుమీద వెళ్ళి తీసుకునివస్తానే! ఎంత ఆశగా ఎదురుచూసిందో పిచ్చిది!" అన్నాడు ఆపేక్షగా.

"నీకో సంబంధం తెచ్చాడు బావ. పిల్ల చక్కగా వుంటుందిట. కట్నం అదీ బాగానే ఇస్తారట! నీవు చూసుకొని నీకు నచ్చితే ఆ పిల్ల పినతండ్రి కొడుక్కి మన చిట్టిని అడ గొచ్చును కూడా."

"చదువు అయి, ఉద్యోగం దొరికితేకాని పెళ్ళి మాటలు వద్దు అమ్మా! ముందు నాలు గైదేళ్ళు ఉద్యోగం చేసుకొని నా చదువుకైన అప్పులు తీర్చుకొన్నాక అప్పుడూ పెళ్ళి మాటలు" అన్నాడు.

"ఉద్యోగానికీ, పెళ్ళికీ ముడిపెట్టకు. ఈ రోజుల్లో చదువులు అయ్యేసరికే పాతికేసి ఏళ్ళు వస్తున్నాయి. అంత ఒక్క ఆడకూతురికి అన్నం పెట్టలేని పరిస్థితిలో లేము కదా! ఏదో చదువు అయిందనిపించితే అంతే చాలు!" అంటూ కాఫీ కలపటానికి లేచి వెళ్ళిపోయింది ఆవిడ. నరహరి మళ్ళీ చూరుకేసి చూస్తూ ఆలోచనల్లోకి జారుకున్నాడు. సావిత్రి జ్ఞాప కానికి వచ్చింది. తల్లి పెళ్ళి మాట తెచ్చింది. తనకీ స్త్రీతో అనుభవం కావాలనే వుంది. కాని ఉద్యోగస్థుడవ్వాలి. తండ్రి తన చదువు గురించి చేసిన అప్పులు తీర్చాలి. కట్నం తెచ్చుకున్న పిల్లని చేసుకున్నా, ఆ కట్నం డబ్బు తండ్రి చేసిన అప్పు తీర్చడానికీ, పెళ్ళి ఖర్చుకీ, తన పెళ్ళి ఖర్చుకీ, భార్యకి మెహర్బానీగా పెట్టబోయే నగలకి బొటీగా సరిపోతుంది. ఇంక ఉద్యో గాన్వేషణలో నలిగిపోతూ తను, నిరుద్యోగి భార్యగా ఆ పిల్ల పొందగలిగే సౌఖ్యమేముంటుంది? ఇంటి కోడలుగా డబ్బు తెచ్చిన అమ్మాయిగా కొన్నాళ్ళపాటు అపురూపంగా చూసినా క్రమక్రమంగా ఆ అమ్మాయి తన తల్లిదండ్రులకి చులకనగా కనిపించక తప్పదు. ఈతిబాధల్లో, సాధింపుల్లో, పరితాపాల్లో శృంగారానుభూతి శాశ్వతంగా చచ్చిపోతుంది. అందుకనే భార్యల దగ్గర శృంగారానుభూతి దొరకకనే మగవాళ్ళు తోటి ఉద్యోగినుల్లోనో లేక వెలయాళ్ళల్లోనో లేక ప్రేమ దొరకక, పెళ్ళికాక, అయ్యే కాలంలేక ఏళ్లు ముదిరిపోతున్న కన్యలలోనో ఆ శృంగారాన్ని వెతుక్కుంటారు. ఏమైనా ఆర్థిక ఇబ్బందులు తొలిగితేనే వివాహం చేసుకోకూడదు. అలా వివాహం చేసుకొని జీవితం అంతా నిస్సారంగా గడప కూడదు. కాని ఈ శరీరపు వింత ఆకలి ఎలాగ దెలా? దానికి తన తోటియువకులే మార్గదర్శకులు! అనుకొన్నాడు నరహరి.

చిట్టి కాఫీ ఉప్మా పట్టుకువచ్చింది. గుండెలకి అతుక్కుపోయిన జాకెట్టు! నీలం పట్టు పరికిణీ. చిన్నిచిన్ని జూకాలు. ముక్కుకి ఎర్రరాయి ముక్కుపుడక! మెళ్ళో పగడాల దండ! తెల్లగా అరటిదవ్వలాంటి శరీరం! చారెడు కాటుక కళ్ళతో గుండ్రంగా మెరుస్తూన్న ముఖం! కళకళ్లాడుతోంది.

"ఏమిటన్నయ్యా అల్లా చూస్తున్నావ్!" తదేకంగా చూస్తూన్న నరహరిని చూసి అంది చిట్టి.

"అన్నయ్యా!" అనేసరికి వళ్ళు ఝల్లుమంది నరహరికి. సావిత్రి జ్ఞాపకానికి వచ్చింది. దానివెంటే శాస్త్రి సుందర్‌ల మాటలు కూడా జ్ఞాపకానికి వొచ్చేయి.

"ఏంలేదేం లేదు!" అంటూ గబగబా ఉప్మా తినేసి కాఫీ త్రాగేశాడు.

"అన్నయ్యా! రాజూ వాళ్ళన్నయ్య కూడా వచ్చేడు. వాళ్ళంతా బండికట్టుకుని సినిమాకి వెళ్తారుట! నువ్వుకూడా రాకూడదు" అంది చిట్టి.

"నువ్వెళ్తున్నావా?"

"అమ్మ నడిగాను. వెళ్ళమంది" రాజూ వాళ్ళన్నయ్య కూడా పట్నంలో బి. ఏ. చదువుతున్నాడు. సెలవలకు వచ్చాడు కాబోలు అనుకున్నాడు నరహరి.

"ఇవిగో గాజులూ, ఈ బాజీ రిబ్బన్లు తెచ్చాడు నాకూ, రాజుకీ!" అంటూ మెరుస్తూన్న గాజులు వెడల్పాటి రిబ్బన్లు తెచ్చి చూపించింది చిట్టి! నరహరికి కోపం వచ్చింది.

"నువ్వెందుకు పుచ్చుకున్నావ్ ఎవరేది ఇస్తే అది పుచ్చేసుకోవటమేనా!" అన్నాడు. చిట్టికి కోపం వచ్చింది.

"స్వంత అన్నయ్యవి. నేను పెద్దదాన్ని అయ్యేనని వ్రాస్తే ఏమీ తేకుండా వచ్చేవు. రాజు వాళ్ళ అన్నయ్యకు జాబులో వ్రాసిందిట! రాజుకి తెస్తూ నాకుకూడా తెచ్చాడు అభిమానంగా తెచ్చినప్పుడు పుచ్చుకోవటం తప్పా?" విసవిస నడిచి వెళ్ళిపోయింది చిట్టి రాజేశ్వరి చిట్టి స్నేహితురాలు. రాజు అని పిలుస్తుంది చిట్టి!

అభిమానమా! ఎదుగుతూన్న ఆడపిల్ల. పొరుగింటి ఆడపిల్ల. ఏ బంధుత్వానికీ ఆస్కారంలేని ఆడపిల్లమీద అభిమానం పెరుగుతూందా! ఆ అభిమానం దేనికి దారి తీస్తుంది? చదువూ సంస్కారం లేని ఆడపిల్లని చిన్నచిన్న బహుమతులిచ్చి, ప్లే ఇచ్చి, లోబరుచుకుంటారు వీళ్ళు. ఆ బహుమానాలన్నిటికీ ఏదో అభిమానం, ప్రేమ అనుకొని మురిసిపోయి తమకి అమూల్యమయినది నిస్సంకోచంగా అర్పించేస్తారు ఈ ఆడపిల్లలు! చిట్టికి ఎల్లాగయినా తొందరగా పెళ్ళి చేసెయ్యమనాలి. అకస్మాత్తుగా మళ్ళీ సావిత్రి జ్ఞాపకానికి వచ్చింది. చిట్టి సావిత్రి ఒకే వయస్సులో వున్నారు. సావిత్రిని వాళ్ళ అమ్మ గత్యంతరంలేక తమకు పన్లు చేయటానికి పంపుతోంది. చిట్టి పల్లెటూళ్ళో పని పాటూ లేక వయస్సుకి తగ్గ ఆలోచనాశక్తి, చదువూ, వ్యాపకంలేక చదువుకుంటున్న యువకుల ఆకర్షణకి వశమయిపోతూంది. మార్గమేదయినా లక్ష్యం ఒకటేనన్నట్లు వయస్సులో తెలిసీ తెలియని కోరికల అగ్నికి మాడిపోయే శలభాలు వీళ్ళు. చిట్టి ఇంకా మొదటిమెట్టుమీద వున్నది. సంప్రదాయం తల్లీ తండ్రీ అన్న తమ్ముల అండా ఉన్నాయి! మరి సావిత్రికి? ఏవీలేవు! యువకుల ఆవేశపు పైశాచిక అగ్నిజ్వాలల్లో సావిత్రి జీవిత పుష్పం దగ్ధమయి పోవలసిందేనా? నరహరికి మనస్సులో సంచలనం ప్రారంభమయింది. సావిత్రిపట్ల విపరీతమయిన జాలి కలిగింది. ఇందాకట్నించీ సావిత్రివల్ల తన అగ్నిని చల్లార్చుకోవచ్చు అనుకున్నాడు. చిట్టినిచూసేక ఆ ఆలోచనలోని అపశ్రుతి వెన్నుమీద కొట్టినట్లు వినిపించింది.

మర్నాడు సైకిలుమీద పట్నం వెళ్ళినప్పుడు మంచి సిల్కు ఓణీలతోబాటు చౌకబారు ఓణీ కూడా ఒకటి తెచ్చాడు. ముదురురంగులో పెద్దపెద్ద పూలతో వుంది ఆ మూడు గజాల గుడ్డ.

"ఇదెవరికి కన్నయ్యా?" అంది చిట్టి.

"మా పోస్టులాడ్చే అమ్మాయికి. నీ అంతే వుంటుంది. దాన్ని చూస్తే నువ్వే జ్ఞాపకానికి వస్తావు. ఓ పాత పరికిణీ జాకెట్టూ కూడా ఇయ్యి! వెళ్ళేటప్పుడు పట్టుకు వెళ్తాను."

"అల్లాగే అన్నయ్యా!" అంది. సిల్కు ఓణీ వేసుకుని మురిసిపోతూ "రాజుకి చూపెట్టి వస్తాను" అంటూ పరుగెట్టి వెళ్ళబోయింది.

"చిట్టీ! ఆగు!" అన్నాడు.

"ఏం?" అంది చిట్టి.

"చూడు! రాజు మన ఇంటికి వచ్చినప్పుడు చూపెట్టుదువులే! వాళ్ళన్నయ్య వుండగా అస్తమాను వాళ్ళింటికి వెళ్ళకు! పెద్ద దానివవుతున్నావు! బాగుండదు ఎవరైనా చూస్తే!"

"అవును. తను ఓణీ వేసుకుంటోంది. ఇంక పరుగులు పెట్టకూడదు." అనుకుంది చిట్టి. మౌనంగా బిక్కుగా వున్న చిట్టిని చూస్తే జాలేసింది నరహరికి.

"చిట్టీ! మగపిల్లలకి దూరంగా వుండాలి ఆడపిల్లలు! చదువుకుంటూన్న మగపిల్లలు మండుతూన్న అగ్నిలాంటివాళ్ళు. తెలిసి ముట్టుకున్నా తెలియక ముట్టుకున్నా అగ్ని కాలుస్తుంది. అగ్నికి దూరంగా వుండాలి!" అన్నాడు, ప్రేమగా తల నిమురుతూ. చిట్టికి ఆ మాటల అర్థం తెలియకపోయినా తలాడించి లోపలికి పొందికగా నడిచి వెళ్ళింది.

నరహరి మనస్సు ఇన్నాళ్ళనించీ వున్న ఉక్కిరిబిక్కిరితనంలోంచి స్వేచ్ఛ పొందింది. ఒక ఆడపిల్ల ఆ పిల్ల ఎల్లాంటి దయినీ. తనకి తన చెల్లెల్లా కనపడటం తన వరం! అనుకున్నాడు నరహరి!

ఇంక సావిత్రిని చూస్తే తన శరీరంలోని రక్తం ఉడుకెత్తి పరుగులు పెట్టదు. చల్లగా, హాయిగా, ప్రశాంతంగా మందాకినీ ప్రవాహంలా వుంటుంది. స్వేచ్ఛతో మనస్సు పైరు గాలికి ఎగిరే దూదిపింజల్లే వుంది. కోరికల అగ్నిని మండనీయకుండా సోదర భావమనే చల్లని గంగాజలంతో ఆ అగ్నిని చల్లార్చగలిగిన యువకులుగా ఈ కళాశాలలూ, సినిమాలూ, పరిసరాలూ మార్చగలిగిన్నాడు ఆధ్యాత్మికంగా ఉన్నతమయిన మన ఈ భారతదేశంలో ఇన్ని కన్నీళ్ళూ, ఆత్మహత్యలూ బీదరికం, శీలం అమ్ముకుంటేకాని పిల్లల్ని పోషించుకోలేని దుస్థితిలోవున్న స్త్రీలూ, వుండేవారా? వుండరు. ఎందుకు వుంటారు? కోరిక అనే అగ్నిని చల్లని, తీయని సోదరభావమనే ఆత్మీయతతో చల్లార్చిన నరహరి ఇప్పుడు నిజమయిన విద్య నభిలషించే యువకుడైనాడు! బాధ్యతను గుర్తెరిగిన యువకుడైనాడు!

